# ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గుంజేడు ముసలమ్మ ఆలయ నూతన ఈవోగా నీడిగొండ సత్యనారాయణ



**గుంజేడు:**–ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గుంజేడు ముసలమ్మ తల్లి దేవాలయ నూతన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో)గా నీడిగొండ సత్యనారాయణ పదవీ బాధ్యతలు స్వీకరించారు.

బాధ్యతలు చేపట్టడానికి ముందు ఆయన ఆలయానికి విచ్చేసి, ముసలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘన స్వాగతం –– వేదాశీర్వచనం

నూతనంగా బాధ్యతలు స్వీకరించేందుకు వచ్చిన ఈవో సత్యనారాయణ గారికి ఆలయ అర్చకులు, సిబ్బంది సాంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారి మూలవిరాట్‌కు ప్రత్యేక అర్చనలు నిర్వహించిన అనంతరం, పూజారులు ఆయనకు వేదాశీర్వచనం అందించి శేషవస్త్రాలతో సత్కరించి, తీర్థప్రసాదాలను అందించారు.

భక్తులకు మెరుగైన సేవలందేలా చర్యలు: ఈవో సత్యనారాయణ

ఈ సందర్భంగా నూతన ఈవో మాట్లాడుతూ...

భక్తుల సౌకర్యార్థం ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శన ఏర్పాట్లు, తాగునీరు, ఇతర ప్రాథమిక వసతులను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు.

ఆలయాభివృద్ధి అమ్మవారి దేవాలయ ప్రాశస్త్యాన్ని కాపాడుతూ, ఆలయ సమగ్ర అభివృద్ధికి పాలకమండలి, అర్చకులు మరియు సిబ్బంది సహకారంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తోలేం అనంతరావు,ఆలయ అర్చకులు,తోలేం వెంకటేశ్వర్లు, వెంకన్న, నవీన్, రాంబాబు,సిబ్బంది మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు....

# సోనల లో అమ్మ చేతి తొలి ముద్ద కార్యక్రమాన్ని ప్రారంభించిన

**బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనీష్ కుమార్**



ఆదిలాబాద్ జిల్లా సోనాల మండల కేంద్రం లోని అంగన్వాడీ కేంద్రం –2 లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మచేతి తొలి ముద్ద కార్యక్రమాన్ని బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనీష్ కుమార్ ప్రారంభించారు.చిన్నారుల కు పౌష్టిక ఆహారాన్ని అందించి అనంతరం తల్లిదండ్రులకు చిన్నారుల ఆరోగ్య సంరక్షణ,పరిశుభ్రత,సమతుల్య ఆహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన చిన్నారులే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని ,పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించడం వలన దృఢంగా ఆరోగ్యంగా ఉంటారని కావున రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని ,పిల్లలను ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని తల్లితండ్రులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అశ్విని,మార్కెట్ డైరెక్టర్ సోమన్న,నాయకులు సుదర్శన్,మహేష్ ,మరియు తదితరులు పాల్గొన్నారు

# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ఆదిలాబాద్ జిల్లా ఎ.ఎ:**వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల వర్షాకాలం లో వ్యాపించే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ తీవ్ర అప్రమత్తంగా ఉండాలని వైద్య అధికారి నవీన్ రెడ్డి అన్నారు జాతర్ల వసతి గృహం లోని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు మందులను అందించారు.అనంతరం డ్రైడే కార్యక్రమం భాగంగా పరిసరాల పరిశుభ్రత పాటించకపోవడం, కలుషిత నీరు మరియు దోమల పెరుగుదల వల్ల పలు రకాల ఇన్ఫెక్షన్లు వేగంగా వ్యాపించే అవకాశం ఉందని అన్నారు .ముఖ్యంగా వ్యాపించే వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా.టైఫాయిడ్, కలరా, కామెర్లు (జాండీస్), గ్యాస్ట్రోఎంటరైటిస్. వైరల్ జ్వరాలు, జలుబు, దగ్గు, శ్వాసకోశ సమస్యలు వస్తాయని కలుషిత నీటి వల్ల వచ్చే వ్యాధులను నివారించడానికి ఎప్పటికప్పుడు కాచి చల్లార్చిన మంచి నీటిని మాత్రమే తాగాలి.

ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. పాత టైర్లు, కొబ్బరి ఖబ్బలు, కూలర్లలో నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలి. ఈగలు మూగిన, నిల్వ ఉన్న మరియు ఈరుగా ఉన్న వీధి ఆహారాన్ని తినకూడదు. వేడిగా ఉన్న తాజా ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి.జ్వరం, ఒళ్ళు నొప్పులు, వాంతులు లేదా నీరసం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని లేదా వైద్యుడిని సంప్రదించాలి. సొంతంగా మెడికల్ షాపుల్లో మందులు వాడకూడదు.

వర్షాకాలంలో చిన్నపిల్లలు, వృద్ధులు మరియు గర్భిణులు మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. సకాలంలో గుర్తించి వైద్యం అందిస్తే సీజనల్ జ్వరాల నుండి త్వరగా కోలుకోవచ్చుఅని తెలిపారు ఈ కార్యక్రమం హెచ్. ఈవో సూర్యప్రకాష్ ఎం ఎల్ హెచ్ పి రావలి,ఏ. ఎన్ ఎం అర్చన, , ఆశలు పాల్గొన్నారు

# ఏఐఎస్ఎఫ్ బోథ్ మండల కమిటీ ఆధ్వర్యంలో జూనియర్‌డ డిగ్రీ కళాశాలల బంద్



నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

నీట్ పేపర్ లీకేజీ నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ. 1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

ఢిల్లీ జంతర్ మంతర్ లో లో శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేసిన ఢిల్లీ పోలీసులపై చర్యలు తీసుకోవాలి

దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసిన నీట్ పేపర్ లీకేజీ ఘటన దేశ విద్యా వ్యవస్థపై తీవ్ర మచ్చ వేసింది. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఏఐఎస్ఎఫ్ బోథ్ మండల కమిటీ డిమాండ్ చేస్తోంది.

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం నేపథ్యంలో మనోవేదనతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ. 1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని డిమాండ్ చేస్తున్నాము.

అలాగే, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు జరిపిన అమానుష లాఠీచార్జ్‌ని ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ ఘటనకు బాధ్యులైన పోలీసు అధికారులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.

ఈ సమస్యలపై దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనకు మద్దతుగా, ఈ రోజు (జూలై 24) తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాలలు మరియు డిగ్రీ కళాశాలల బంద్‌కు ఏఐఎస్ఎఫ్ పిలుపునిచ్చింది. బోథ్ మండలంలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు. మున్సిఫ్.ప్రేమ్. ప్రశాంత్. విద్యార్థుల పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు మరో ముందడుగు..



**చెరువు ముందు తండాలో సీసీ కెమెరాల ఏర్పాటు**

**మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ:**ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు నేరాల నియంత్రణకు సహకరించే లక్ష్యంతో మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లోని చెరువు ముందు తండాలో సర్పంచ్ సరితశోభన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు....

గ్రామంలో ప్రధాన కూడళ్లు, రహదారులు మరియు ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా అనుమానాస్పద కదలికలను గుర్తించడం, చోరీలు, ఇతర నేరాలను అరికట్టడం, అవసరమైన సమయంలో పోలీసుల దర్యాప్తుకు కీలక ఆధారాలు లభించే అవకాశం ఉందని,

పోలీస్ శాఖ చేపడుతున్న కమ్యూనిటీ పోలీసింగ్‌కు గ్రామపంచాయతీ నుంచి అందుతున్న ఈ సహకారం అభినందనీయమని, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల్లో భద్రతా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని కొత్తగూడ ఎస్ఐ రాజ్ కుమార్ పేర్కొన్నారు...

# కొత్తగూడ లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కొమ్మనిబోయిన వేణు గారు మాట్లాడుతూ , తెలంగాణ అభివృద్ధిలో కేటీఆర్ సేవలు విశేషమని, యువతకు స్ఫూర్తిదాయక నాయకుడిగా నిలిచారని కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమం సందర్భంగా కొత్తగూడ ధావాఖనలో రోగులలకు అరటి పండ్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో తదితరులు పాల్గొని కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఈసం స్వామి గారు అజ్మీర రమేష్ లింగన్న కాసార్ల సాంబయ్య కల్తీ వీరన్న లోడి వెంకన్న బంగారి నరేష్ ఈశ్వర్ బానోత్ పరమేష్ ఆవుల రమేష్ అశోక్ వెంకన్న అశోక్ అశోక్ శివ దేవేందర్ వీరన్న పస్తాం అబ్ వీరాస్వామి నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు...

## .తెలంగాణ రాష్ట్ర కష్టాలు తీర్చే రామునికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నేరడిగొండ మండల నాయకులు..!!



ఈ రోజు గౌరవ బోత్ మీూ శ్రీ. అనిల్ జాదవ్ గారి ఆదేశాల మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా నేడు నేరడిగొండ మండల కేంద్రం ఘూనంగా ఖు= గారి జన్మదిన వేడుకలు.

ఈ రోజు గౌరవ దీ=ూ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్

"ఖు="

ఖ – కష్టాలు

ం – తీర్చే

= – రాముని

50వ జన్మదిన సందర్భంగా నేరడిగొండ మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ రోజు స్థానిక గ్రాూ నేరడిగొండ పాఠశాలలో 100 మంది విద్యార్థులకు బుక్స్ మరియూ పెన్నుల పంపిణి చేశారు.!!"

అదేవిధంగా మండల స్థానిక ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రలో రోగులకు పండ్లు మరియూ బిస్కెట్లు పంపిణి చేశారు.

అనంతరం గౌరవ బోత్ మీూ శ్రీ. అనిల్ జాదవ్ గారి నివాసం వద్ద కార్యకర్త అందరూ కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు.

అనంతరం మండల కన్వీనర్ అల్లూరి శివరెడ్డి గారు మాట్లాడు రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రనికి కాబోయే ముఖ్యమంత్రి ఖు= గారే అని ఆశభావం వ్యక్తం చేశారు..!!

ఈ కార్యక్రమం మండల దీ=ూ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ సేవా సంస్థ ట్రస్ట్ చైర్మన్ పాల్దే ప్రసాద్ గారి జన్మదినం సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగుల పంపిణీ



ఆదిలాబాద్, పాల్దే ప్రసాద్ సార్ ట్రస్ట్ చైర్మన్ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని శ్రీ సే వా దాస్ విద్యా మందిర్ పాఠశాలలో సామాజిక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన టీఆర్ఎస్ పార్టీ స్టేట్ అబ్జర్వర్, బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే శ్రీ రాథోడ్ బాపురావు గారు వారితో కలిసి విద్యార్థులకు నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులను వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ రాథోడ్ బాపురావు గారు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి విద్యే ప్రధాన సాధనమని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. పాల్దే ప్రసాద్ సార్ తన కుటుంబ సభ్యులతో జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు విద్యార్థులకు విద్యాసామగ్రిని అందజేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు కూడా అందించిన నోట్‌బుక్స్, బ్యాగులను స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ రాథోడ్ సూర్యప్రకాష్ గారు మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# చెట్లు మన ప్రాణవాయువు వాటిని కాపాడే బాధ్యత మన అందరిదీ



**షాద్నగర్ నియోజకవర్గశీ సి.కే న్యూస్ ప్రతినిధి జూలై 24** : రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం లోని మక్తగూడ గ్రామపంచాయతీలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని మక్తగూడ సర్పంచ్ శ్రీరాములు అన్నారు గ్రామంలో మొక్కలు నాటడం వలన గ్రామంలో పచ్చదనం ఏరుపడుతుందని గ్రామ సర్పంచ్ అన్నారు మొక్కలను కాపాడడం మనందరి బాధ్యతగా వహించాలని పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు అనే నినాదంతో చెట్ల ద్వారా మనకు స్వచ్ఛమైన గ్వాలి ఇస్తుంది అని వాటిని సురక్షించతంగా కాపాడడం ద్వారా నేటి మొక్క భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందిస్తుందని సర్పంచ్ శ్రీరాములు అన్నారు మక్తగూడ గ్రామంలో నిర్వహించిన పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఆరు మొక్కలు చొప్పున ఉచితముగా పంపిణీ చేశారు మొక్కలు నాటడం వలన స్వచ్ఛమైన గాలి పర్యావరణ పరిరక్షణకు ఆరోగ్యకరమైన జీవనం సాగుతుందని శ్రీరాములు పేర్కొన్నారు పంపిణీ చేసిన ప్రతి మొక్కను తప్పనిసరిగా నాటి వాటిని రక్షించాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు పచ్చదనం పెంపొందించడామూ లో ప్రజల భాగ్య సామ్యమై విజయానికి కీలకమని ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు ఉప సర్పంచ్ ఎలుగని రాములు వార్డు సభ్యులు రాజు మహిళలు గ్రామస్తులు శ్రీను లింగం పాండు కే శ్రీను పి శ్రీశైలం కే నరేష్ ఎస్ డి నజీమ్ కే మల్లేష్ కుమార్ కె శేఖర్ ఎస్ డి ఖదీర్ చంద్రమ్మ కొమరమ్మ తదితరులు పాల్గొన్నారు యువకులు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమంలో నిరంతరం కృషి చేయాలని గ్రామస్తులకు ఆకాంక్షించారు

# మేడి ప్లేస్ ను ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**యువత స్వసక్తి తో ఎదగాలి**

**మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు**



**జూలై 24 (సీ కే న్యూస్)**

**చేగుంట:**చేగుంట మండల కేంద్రం లొ రెడ్డిపల్లి గ్రామానికి చెందిన భాస్కర్, నవీన్ మెదక్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన మెడ్ ప్లేస్ మెడికల్ షాప్ ను , దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగల్ రావు, మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ చదువుకున్న యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వసక్తితో ఎదగడం ముఖ్యమని నలుగురికి ఉపాధి అవకాశం కల్పించి జీవించడంలో ఆనందం ఉంటుందని తెలిపారు. పట్టణ ప్రజలకు మందులు తక్కువ ధరలో అందుబాటులో ఉంటాయని, డోర్ డెలివరీ సదుపాయం కూడా అందుబాటులో ఉన్నదని, పట్టణ, పరిసరాల ప్రజలు వీటిని ఉపయోగించుకోవాలని,షాప్ యజమాని నవీన్ కుమార్, భాస్కర్ తెలిపారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్రవంతి సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షులు మసాయిపేట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్ స్టాలిన్ నర్సింలు,బల్ రెడ్డి, ఉప సర్పంచ్ రఫీ, రెడ్డిపల్లి సర్పంచ్ నర్సింలు, వడియారం సర్పంచ్ సాయికుమార్, పలువురు చౌదరి శ్రీనివాస్, పూర్ర . ఆగం, మహేష్ ప్రశాంత్, జగన్ గౌడ్, పూర్ర రాజు, వార్డు సభ్యులు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అనేది పౌరుల అత్యంత శక్తివంతమైనది

- షాద్ నగర్ అసెంబ్లీలో 80% పూర్తయిన "సర్" ప్రక్రియ..
- నియోజక వర్గంలో ఇప్పటికే 1 లక్షా 99వేల 311 ఓట్ల మ్యాపింగ్
- షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్
- మండలాల వారీగా ఓటు సంరక్షణకు కాంగ్రెస్ కృషి..
- ఒక్క ఓటు కూడా వృధా కానివ్వం
- పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడి
- మండలాల వారీగా ప్రక్రియ గురించి వివరించిన "కాంగ్రెస్ మండలాధ్యక్షులు"



**షాద్నగర్ నియోజకవర్గం సి.కే న్యూస్ ప్రతినిధి జూలై 24:** సర్ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న ఓటు ప్రక్షాళన కార్యక్రమంలో షాద్ నగర్ అసెంబ్లీ వ్యాప్తంగా ఒక్క ఓటు కూడా వృధా కాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" అన్నారు. పట్టణంలోని ఆయన స్వగృహంలో శు క్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్ర నేత రాహుల్ గాంధీ, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సర్ ప్రక్రియను నియోజకవర్గ వ్యాప్తంగా విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆయా మండల పార్టీల నాయకులు ఈ విషయంలో ఎక్కడా పెడచెవిన పెట్టకుండా పార్టీ అప్పగించిన పనిని గ్రామ గ్రామాన మెజార్టీ వంతున పూర్తి చేస్తున్నారని, బిఎల్ఏలు కూడా చురుకుగా వ్యవహరిస్తున్నారని ఆయన వెల్లడించారు. నియోజక వర్గంలో ఉన్న 150 గ్రామపంచాయతీలు 268 పోలింగ్ బూత్ లలో విజయవంతంగా ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ప్రతి మండలంలో ప్రతి 10 బూతులకు ఒక సూపర్వైజర్ ను ఏర్పాటు చేయడంతో పాటు మండలాల వారీగా ఇన్చార్జిలను కూడా నియమించడం జరిగిందన్నారు. నియోజక వర్గంలో ఇప్పటికీ 1, 99,311 ఓట్ల మ్యాపింగ్ జరిగిందన్నారు. 13923 ఓట్లకు సంబంధించి గ్రామీణ ప్రాంతాలకు తమ ఓట్లు షిఫ్ట్ చేసుకోవడం, రెండు చోట్ల ఓట్లు కలిగి ఉండడం, ఓటర్ల వివరాలు తెలియకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఇప్పటికి 80 శాతం ప్రక్రియ పూర్తయ్యాయని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సూచించిన ప్రకారం ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ మీద ఉందన్నారు. రెండు ఓట్లు ఉన్నవారు ఒకే చోట తమ ఓటును నిర్ణయించుకోవాలని, రెండు చోట్ల ఉంటే చట్టపరమైన చర్యలు తప్పవని ఒక సంవత్సరం జైలు ఊచలు కూడా లెక్క పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. నిజమైన ప్రజాస్వామ్యానికి సర్ ప్రక్రియ ఉపయోగపడుతుందని అన్నారు. కానీ కొన్నిచోట్ల కేంద్ర ప్రభుత్వ కుట్రతో మైనారిటీల ఓట్లు, ఎస్సీ ఎస్టీల ఓట్లు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ గల్లంతయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో అలాంటి పరిస్థితి లేకుండా కాంగ్రెస్ పార్టీ అప్రమత్తంగా ఉందని స్పష్టం చేశారు.

**మున్సిపాలిటీలు, మండలాల వారీగా ఇలా..**

షాద్ నగర్ మున్సిపాలిటీని తీసుకుంటే ఇక్కడ 48 బూతులకు సంబంధించి 53,586 ఓట్లు ఉన్నట్లు ఉన్నట్టు కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నలమోని శ్రీధర్ తెలిపారు. ఇందులో 31,8 84 ఓట్లు డిజిలటైజేషన్ జరిగినట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే శంకర్ సూచనతో ప్రతిరోజు వార్డుల వారీగా అందరినీ అప్రమత్తం చేస్తూ పనులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఫరూక్ నగర్ మండలం మండల పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ వివరిస్తూ ఇక్కడ 61 బూతులకు గాను 50వేల 407 ఓట్లు ఉండగా 92 శాతం ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. 46,747 ఓట్లు పూర్తికాగా 3,147 ఓట్లు పెండింగ్లో ఉన్నాయని వివరించారు. 15 గ్రామాలలో 100% పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లేడు చౌదరిగుడా మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ వివరిస్తూ.. 32 బూత్ లకు గాను 2,564 ఓట్లు ఉండగా ఇందులో 97.15% ఓటర్ మ్యాపింగ్ పూర్తయ్యాయని అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు. కేవలం మూడు శాతం మాత్రమే మిగిలి ఉన్నాయని స్పష్టం చేశారు. కేశంపేట మండల వివరాలను పార్టీ అధ్యక్షుడు అనుమగల రమేష్ వివరిస్తూ 43 బూతులు ఉండగా ఇక్కడ 95.5% ప్రక్రియ పూర్తయినట్లు పార్టీ మండల అధ్యక్షుడు తెలిపారు. ఇక్కడ 31, 376 ఓట్లు పూర్తికాగా 800 ఓట్లు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. కొత్తూరు మున్సిపాలిటీలో ప్రక్రియ పూర్తయినట్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ తెలిపారు. ఇక మండల పరిధిలో 95% ప్రక్రియ పూర్తయిందని మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నారు. 29 బూత్ లకు గాను 24,426 మంది ఓటర్లు ఉండగా, ఇందులో 19,313 మందికి సంబంధించి ఓట్ల ప్రక్రియ పూర్తయింది అన్నారు. నందిగామ మండలంలో 28 బూత్ లకు గాను 89% ప్రక్రియ పూర్తయినట్లు మండల అధ్యక్షుడు కుమారస్వామి వెల్లడించారు. చేగూరు గ్రామంలో మొత్తం ఆరు బూతులలో మూడు బూతులు 100% ప్రక్రియ పూర్తయిందని, మొదట్లో కూడా ప్రాంతంలో 83% పూర్తి చేసినట్లు తెలిపారు. కొందుర్గు మండలంలో 23,432 ఓట్లకు గాను 21, 222 ఓట్ల ప్రక్రియ పూర్తయినట్లు మండల పార్టీ అధ్యక్షుడు కె.పురుషోత్తం రెడ్డి తెలిపారు.1760 ఓట్లు మాత్రమే ఇక్కడ పెండింగ్ లో ఉన్నాయన్నారు. 98. 15% ఓట్ల ప్రక్రియ ఇక్కడ పూర్తయిందని స్పష్టం చేశారు. పత్రికా సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పి రఘునాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, నర్సప్పగూడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

- యువతకు స్ఫూర్తి తెలంగాణ అభివృద్ధికి దిక్సూచి కేటీఆర్,
- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,
- కొత్తూరు మున్సిపాలి కేంద్రంలో
- ఎమ్మే సత్యనారాయణ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు,
- తెలంగాణ గుండెల్లో నిలిచిన నాయకుడు యువత ఆశలకు ప్రతిరూపం కేటీఆర్,
- బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఎమ్మే సత్యనారాయణ,




**షాద్ నగర్ నియోజకవర్గ సి కె న్యూస్ ప్రతినిధి,జూలై 24:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని కొత్తూరు మండల కేంద్రంలో ఎమ్మెస్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి షాద్నగర్ శాసనసభ్యులు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యా కేక్ కట్ చేశారు అనంతరం వై.అంజయ్య యాదవ్ మాట్లాడుతూ కేటీఆర్ తెలంగాణ అభివృద్ధి యువత సంక్షేమం పారిశ్రామిక ప్రగతి కోసం చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు రాష్ట్రానికి భారీగా పరిశ్రమలను తీసుకురావడంలో కేటీఆర్ చూపిన దూరదృష్టి అభినందనీయమన్నారు ఆధునిక సాంకేతికత పారిశ్రామిక రంగం పట్టణాభివృద్ధి తదితర రంగాల్లో తెలంగాణను ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని తెలిపారు కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన నిరంతరం పోరాడాలని నాయకులు ఆకాంక్షించారు ప్రజల పక్షాన నిలబడి తెలంగాణ హక్కుల కోసం పోరాడుతున్న కేటీఆర్కు ప్రజలంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు కేటీఆర్కు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు కలగాలని ప్రజా జీవితంలో మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి తెలంగాణ ప్రజలకు మరింత సేవ చేయాలని స్థానిక నాయకులు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో

షాద్నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి,
కడంపల్లి శ్రీనివాస్ గౌడ్,మొండే కృష్ణ యాదవ్,దేవేందర్ యాదవ్,రాజేందర్ గౌడ్,ఎస్పీ పల్లి ఉపసర్పంచ్ సున్నాల గణేష్,చిత్ర మధుసూదన్ రావు,కోస్గి శ్రీనివాస్,లక్ష్మణ్ నాయక్,కడల శ్రీశైలం, దేశాల జైపాల్,బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామన్న జన్మదిన వేడుకలు

మాజీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణా నాయక్



**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల నడుమ భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు కొత్త నవతరానికి యువతకు బంగారు బాటలు వేస్తున్న రాబోయే తరానికి రాష్ట్రాన్ని శాసించే నాయకుడు కల్వకుంట్ల రామన్న అని బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం అనేక అపర్ణశలు కృషి చేస్తూ అధికార పార్టీని ప్రతిరోజు ముచ్చమటలు పట్టిస్తున్న రామన్న జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణుల మధ్య నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉంది అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు బోధ సైదిరెడ్డి నకిరేకంటి నాగరాజు వాంకుడోత్ రవి మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి మాజీ ఎంపిటిసి కడియం స్వప్న వెంకట్ రెడ్డి కడియం నళిని వెంకట్ రెడ్డి వీరయ్య మాజీ సర్పంచులు పంగ వీరస్వామి బానోత్ వెంకటేశ్వర్లు తెలంగాణ ఉద్యమకారులు పెండెం ధనయ్య గౌడ్ పిడమర్తి అంజి సందీప్ నాయక్ పిల్లి అంజయ్య వినోద్ కాసాని లింగయ్య బుల్లెట్ వెంకటేశ్వర్లు లల్లి మహిళా అధ్యక్షురాలు గదే వినోద నారాయణ నాయక్ కీత నాగరాజు నరేష్ పిట్ట నరసయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుద

## పీజులు బకాయి బీజేపీ లాడాయి పోస్టర్ విడుదల



- షాద్నగర్లో బీజేపీ పీజులు రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం ప్రారంభం
- ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు

**షాద్నగర్ నియోజకవర్గం సీ కే న్యూస్ ప్రతినిధి జులై 24 :** తెలంగాణలో ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిల విడుదలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆవలంబిస్తున్న నిర్లక్ష్యానికి నిరసనంగా విద్యార్థుల న్యాయం మైన హక్కులకు సాధించేందుకు బిజెపి ఆధ్వర్యంలో చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త ఫీజుల బకాయి బిజెపి లడాయి ఉద్యమానికి నాంది పలుకుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు పోస్టర్ని విడుదల చేశారు షాద్నగర్ పట్టణంలోని ఏపీ కాంప్లెక్స్లో భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం ప్రారంభమైంది. బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పతంగి రాజగోపాల్ గౌడ్ అధ్యక్షతన నిర్వహిస్తున్న ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కార్యవర్గ సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా బీజేపీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సమావేశానికి హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, శ్రీశైలం, కొప్పు బాషా, కేస్ రత్నం, శ్రీరాములు, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్తో పాటు స్థానిక బీజేపీ నాయకులు శ్రీ వర్ధన్ రెడ్డి, అందే బాబయ్య తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో పార్టీ బలోపేతం, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, జిల్లాలో పార్టీ కార్యకలాపాలపై నాయకులు చర్చించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఫీజుల బకాయి బిజెపి లాడాయి పోస్టర్ విడుదల చేశారు..

## గురుకులాల్లో ఖాళీల భర్తీకి 27న స్పాట్ కౌన్సెలింగ్.



**ఐటీడీఏ పీవో బి. రాహుల్ వెల్లడి.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 24,** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మిగిలిన ఖాళీల భర్తీకి ఈ నెల 27న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు.

భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లోని గిరిజన సంక్షేమ గురుకుల బాలురు, బాలికల పాఠశాలల్లో ఉన్న ఖాళీల భర్తీ కోసం భద్రాచలంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ఉదయం 9.30 గంటలకు కౌన్సెలింగ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఎంట్రన్స్ హాల్ టికెట్, స్టడీ, కుల, ఆదాయ ధృవపత్రాలు, ఆధార్ కార్డు, నాలుగు పాస్పోర్టు సైజు ఫొటోలు, ఇతర సంస్థల్లో ఎంపికైనట్లయితే సంబంధిత పత్రాలు, ఒక సెట్ జిరాక్స్ ప్రతులతో హాజరు కావాలని సూచించారు. అభ్యర్థులకు తమ సొంత అసెంబ్లీ నియోజకవర్గం లోని పాఠశాలలకు మాత్రమే ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. 06 నుంచి 09వ తరగతి వరకు ఉన్న బ్యాక్లాగ్ ఖాళీలను ఎస్టీలతో మాత్రమే భర్తీ చేస్తారని, 05వ తరగతి ఖాళీలను నిష్పత్తి ప్రకారం ఎస్టీ, ఓసీ, బీసీ, ఎస్సీ అభ్యర్థులతో భర్తీ చేసి, ఇతర వర్గాల అభ్యర్థులు అందుబాటులో లేకపోతే మిగిలిన సీట్లను ఎస్టీలతోనే భర్తీ చేస్తామని పేర్కొన్నారు.

అనాథ, సెమీ అనాథలు, అంగవైకల్యం కలిగిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యం ఉంటుందని, సంబంధిత ధృవపత్రాలతో హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు 8500136628, 7893456472 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో భద్రాచలం టెంపుల్ ఇన్స్పెక్టర్ మృతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 24,** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో టెంపుల్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న రామిరెడ్డి శు క్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.

భద్రాచలం--కూనవరం ప్రధాన రహదారిపై ఆయన ద్విచక్ర వాహనంలో వెళుతుండగా సీఆర్పీఎఫ్ వాహనం ఢీకొట్టినట్లు సమాచారం. తీవ్రంగా గాయపడిన రామిరెడ్డిని వెంటనే భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా యువ నాయకుడు చంద్రకాంత్ జన్మదిన వేడుకలు

పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ




**షాద్నగర్ నియోజకవర్గం సి.కే న్యూస్ ప్రతినిధి జులై 24 :** యువ నాయకుడు చంద్రకాంత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై చంద్రకాంత్కు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మె సత్యనారాయణ మాట్లాడుతూ, యువత సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, సేవా దృక్పథంతో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. చంద్రకాంత్ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల్లో పార్టీ నాయకులు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మండే కృష్ణయ్య కళ్లెం నరసింహారెడ్డి మధుసూదన్ రావు గూడూరు మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ గూడూరు మాజీ సర్పంచ్ సత్తయ్య గుండు సురేష్ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని చంద్రకాంత్కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి.

## వాజేడు టిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.




**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :** కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలను వాజేడు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. యువతరం నాయకుడు కేటీఆర్ గారు కలకాలం ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో ఘనంగా నిర్వహించుకోవాలని మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మండల పార్టీ నాయకులు మండల అధ్యక్షులు పెనుమల్ల కృష్ణారెడ్డి అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నూగురు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోధ బోయిన బుచ్చయ్య ఆధ్వర్యంలో పిల్లలకు పండ్లు పంపిణీ చేసినారు, ధర్మవరం కేంద్రంలో స్థానిక నేతలు కొత్తగట్టు సాంబం మరియు సర్పంచ్ బెనిని , గార తిరుపతి ,బొల్లె శేషు మానసిక వికలాంగులకు నిత్య అవసర సరుకులు మరియు పండ్లు పంపిణీ చేసినారు మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు మడిగ తిరుపతి యాదవ్ ,మాజీ ఎంపిటిసి గొంది రమణ రావు ,పార్టీ సీనియర్ నాయకులు చెన్నం సాంబశివరావు ,సిర్మర్తి శ్రీనివాస్, జాపాకుల తాతారావు ,తంగేళ్లపల్లి రామకృష్ణ మాజీ ఉపసర్పంచ్ కల్లూరు సతీష్ ,యూత్ నాయకులు గౌరబోయిన శ్రీకాంత్ ,సెగ్గం ప్రశాంత్ బోధ బోయిన సత్యం కుడుముల చంటి తల్లడి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# చింతలపాలెంలో అన్నివిద్యాసంస్థల బంద్ విజయవంతం మండల నిరుద్యోగ జేపీసీ కన్వీనర్ ధరావత్ నరసింహ



చింతలపాలెం: సికేన్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు తెలంగాణలో జూలై 24న నిర్వహించిన విద్యాసంస్థల బంద్ పిలుపు మేరకు చింతలపాలెం మండలంలో మండల నిరుద్యోగ కన్వీనర్ ధరావత్ నరసింహ ఆధ్వర్యంలో, విద్యార్థి సంఘాల నాయకుల సహకారంతో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, నీట్ పరీక్షను పూర్తిగా రద్దు చేసి, విద్యార్థులకు ఇంటర్ మార్కుల ఆధారంగా లేదా రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశ విధానం ప్రకారం మెడికల్ సీట్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని, ఎన్టీఏను డిమాండ్ చేశారు.
నీట్ పరీక్షలో తరచూ అవకతవకలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు, నిర్వహణలో లోపాలు చోటుచేసుకుంటున్నాయని, దీంతో గ్రామీణ ప్రాంతాలు, పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం వెంటనే నీట్ విధానాన్ని పునఃసమీక్షించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో బి.అనిల్,బి.ప్రసాద్,బి. నాగరాజు, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు గ్యాస్ స్టవ్ సిలిండర్ అందజేసిన సర్పంచ్

- నేటి బాలలే రేపటి పౌరులు
- భావిభారత రథ సారథులు మీరే
- మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహ రెడి



షాద్నగర్ నియోజకవర్గం సి.కే న్యూస్ ప్రతినిధి జూలై 24 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం వారికి సహకరించేందుకు ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటానని,చదువులలో చక్కగా రాణించి బావిభారత రథ సారథులుగా నిలవాలని అదేవిధంగా నేటి బాలలే రేపటి పౌరులు వారిని మనం తీర్చిదిద్దే విధానం దేశ భవిష్యత్తు నిర్ణయిస్తుంది పిల్లలకు సరైన విద్య ఆరోగ్యం మరియు నైతిక విలువలను అందించడం ద్వారా ఒక బలమైన సమర్థవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చు అని మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహ రెడ్డి కొనియాడారు ఆకాంక్షించారు.కొత్తూరు మండలంలోని మల్లాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం కొరకు నానా ఇబ్బందులు పడుతున విషయాన్ని గమనించి కట్టెల పొయ్యి మీద వంటలు చేయడం చూసిన సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి గ్యాస్ స్టవ్, గ్యాస్ సిలిండర్ విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి మాట్లాడుతూ..కట్టెల పొయ్యితో ఇబ్బందులను గమనించి తన వంతుగా సహాయం చేశానని ఆయన తెలిపారు.గ్యాస్ పొయ్యి విరాళం ఇవ్వడంతో పాఠశాల ఉపాధ్యాయులు సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాలలో చదివే విద్యార్థులకు సహాయ, సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ విక్రం రెడ్డి,నాయకులు పాపిరెడ్డి, జయేందర్ రెడ్డి,దామోదర్ రెడ్డి, సుభాష్ రెడ్డి,కమల్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్ సునీత, వెంకటేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని గ్రామ సభలో ఎల్ నినో పై అవగాహనా కార్యక్రమం

- సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ఆధ్వర్యంలో గ్రామ సభ
- హాజరైన వ్యవసాయ, మరియు ఇరిగేషన్, విద్యుత్ ,అధికారులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.మండలం కేంద్ర గ్రామ పంచాయితీ లో ఉదయం ఎల్ నినో పై రైతులకు అవగాహన సదస్సు కల్పించిన వ్యవసాయ అధికారులు. రాబోయే కాలం మరింత లోటు వర్ష ప్రభావం ఎక్కువగా ఉంటుంది, ఇప్పుడున్న పరిస్థితి లో వరి, పంటలు వేయకపోవడం మంచిది, ఆరుదల పంటలు వేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచనలు చేశారు.
రైతులకు ఫామ్ పాండ్స్ సబ్సిడీలి
ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం ఎక్కువగా ఉండటం వలన ప్రభుత్వం రైతులకు ఫామ్ పాండ్స్ సబ్సిడీ అందిస్తుంది. వాటిని రైతులు ఉపయోగించుకోనీ ఫామ్ పాండ్స్ నిర్మించుకోవాలని సూచనలు చేశారు.
ఈ కార్యక్రమం లో సెక్రటరీ రమేష్ బాబు,ఉప సర్పంచ్ కోలా ఉమారాణి, వార్డు మేబెర్స్, వ్యవసాయ అధికారులు, విద్యుత్ అధికారులు అంగన్వాడీ టీచర్స్ , ఆశా వర్కర్స్, పశు సంవర్ధక శాఖ, అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సింగరేణి భవిష్యత్తుకు ప్రభుత్వం అండ అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలి:

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూలై 24,సింగరేణి సంస్థను లాభాల బాటలో నడిపించడం అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, యాజమాన్యం అందరి ఉమ్మడి బాధ్యత అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సింగరేణి భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, సంస్థ అభివృద్ధికి అవసరమైన ప్రతి నిర్ణయానికి పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.
శుక్రవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఎస్సీసీఎల్, టీఎస్జెన్కో ఉన్నతాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి 130 ఏళ్ల చరిత్ర కలిగిన సంస్థ అని, పెరుగుతున్న పోటీని దృష్టిలో ఉంచుకుని నాణ్యత, ఉత్పాదకత, ఆధునిక సాంకేతికత, వ్యయ నియంత్రణపై దృష్టి సారించాలని సూచించారు.
బీఎస్ఎన్ఎల్ ఉదాహరణను ప్రస్తావిస్తూ పోటీని సమర్థంగా ఎదుర్కొనకపోతే ప్రభుత్వ రంగ సంస్థలు వెనుకబడే ప్రమాదం ఉందన్నారు. అలాంటి పరిస్థితి సింగరేణికి రాకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు.
జెన్కోతో పాటు ఇతర విద్యుత్ సంస్థలకు నాణ్యమైన బొగ్గు సరఫరా చేయాలని, బొగ్గులో మట్టి, రాళ్లు కలవకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే బొగ్గు వాషింగ్ చేపట్టి యాష్ కంటెంట్ తగ్గించాలని ఆదేశించారు. శాస్త్రీయ బ్లెండింగ్ ద్వారా వినియోగదారుల విశ్వాసాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు.
గత దశాబ్దంలో కొత్త బొగ్గు బ్లాకుల అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదని పేర్కొన్న భట్టి, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త బ్లాకుల అభివృద్ధిని వేగవంతం చేయాలని సూచించారు. రాబోయే కాలంలో సింగరేణి కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా థర్మల్ పవర్, సోలార్, పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో విస్తరించాలని సూచించారు. లిథియం, కోబాల్ట్, రేర్ ఎర్త్ వంటి క్రిటికల్ మినరల్స్ అన్వేషణ, విదేశాల్లో మైనింగ్ అవకాశాలపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. సింగరేణి బోర్డు సమావేశాలు భవిష్యత్ విస్తరణ, పెట్టుబడులు, సాంకేతిక ఆధునికీకరణపై చర్చించే వేదికగా మారాలని, కార్పొరేట్ సంస్థల తరహాలో స్పష్టమైన లక్ష్యాలతో పనిచేయాలని ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో జాప్యానికి తావులేకుండా పెండింగ్ అంశాలను ప్రత్యేక కార్యాచరణతో పరిష్కరించాలని సూచించారు.
ఎల్-నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని, తెలంగాణలో అత్యధిక ఆదాయం ఆర్జించే ప్రభుత్వ రంగ సంస్థగా సింగరేణిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే సంస్థగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.
సమావేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ అంకిత్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఎస్సీసీఎల్ సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్, టీఎస్జెన్కో సీఎండీ హరీష్, సింగరేణి డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

దళిత రత్న -- జాతీయ మాలమహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్



తొర్రూరు, సి కే,న్యూస్ : నీట్ (చీజుజు) ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనకు పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని దళిత రత్న, జాతీయ మాలమహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని నిరసిస్తూ పిలుపునిచ్చిన బంద్కు జాతీయ మాలమహానాడు సంపూర్ణ మద్దతు తెలిపిన సందర్భంగా తొర్రూర్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఈ సందర్భంగా చిట్టిమల్ల మహేష్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఎన్నో సంవత్సరాల కష్టపడి, తల్లిదండ్రులు భారీగా ఖర్చు చేసి నీట్ పరీక్షలకు సిద్ధమవుతారని అన్నారు. అలాంటి కీలకమైన పరీక్షలో ప్రశ్నాపత్రం లీక్ కావడం దేశ విద్యా వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే అత్యంత బాధాకరమైన ఘటన అని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దీనివల్ల విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన, అనిశ్చితి నెలకొందని విమర్శించారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనపై నిజానిజాలను వెలికితీసేందుకు సమగ్ర, పారదర్శక దర్యాప్తు జరిపి, ఈ కుట్రలో ప్రమేయం ఉన్న వారిపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఢిల్లీలో తమ హక్కుల కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడం అత్యంత దురదృష్టకరమని విద్యార్థుల గొంతును అణచివేసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించలేమని కేంద్ర ప్రభుత్వం, వారిపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, లేకపోతే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయన్ను పదవి నుంచి బర్తరఫ్ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని చిట్టిమల్ల మహేష్ డిమాండ్ చేశారు. దేశ యువత భవిష్యత్తును కాపాడేందుకు పారదర్శకమైన పరీక్షా విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో గుడిసె దగ్ధం....

సర్వస్వం కోల్పోయిన పేద కుటుంబం...



మల్దకల్ జులై 24: జోగులంబ గద్వాల జిల్లా వందకల్ మండలం దాసరిపల్లి గ్రామంలో గురువారం/శుక్రవారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ (కరెంట్ షాక్) కారణంగా ఒక నివాస గుడిసె పూర్తిగా అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో గుడిసెలోని వస్తువులన్నీ కాలి బూడిదవడంతో ఒక పేద కుటుంబం రోడ్డున పడింది.
క్షణాల వ్యవధిలోనే మంటలు:
స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... దాసరిపల్లి గ్రామానికి చెందిన (ఇక్కడ బాధితుడి పూజారి రంగస్వామి తండ్రి పూజారి రంగన్న అనే వ్యక్తి గుడిసెలో ఒక్కసారిగా కరెంట్ వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యాయి. దీంతో నిప్పురవ్వలు ఎగసిపడి క్షణాల వ్యవధిలోనే మంటలు గుడిసె అంతటా వేగంగా వ్యాపించాయి. మంటలను గమనించిన పొరుగువారు, స్థానికులు వెంటనే స్పందించి నీళ్లతో అదుపు చేయడానికి శ్రమించినప్పటికీ లాభం లేకపోయింది. అప్పటికే గుడిసె పూర్తిగా కాలి బూడిదైంది.
భారీగా ఆస్తి నష్టం -- బాధితుడి ఆవేదన:
ఈ ప్రమాదంలో ఇంట్లో దాచుకున్న బట్టలు, గృహోపకరణాలు, వంట సామాగ్రి, ధాన్యంతో పాటు దాచుకున్న నగదు పూర్తిగా కాలి బూడిదయ్యాయని బాధితుడు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నాడు. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రాణనష్టం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. సర్వస్వం కోల్పోయి నిరాశ్రయుడైన ఆ పేద బాధితుడిని ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి ఆదుకోవాలని, ఆర్థిక సహాయం అందించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని దాసరిపల్లి గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# మల్దకల్ తిమ్మప్ప ఆలయంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు:

మల్దకల్ జులై 24: జోగులాంబ గద్వాల
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించాయి. ఈ సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి (తిమ్మప్ప) ఆలయంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు చేపట్టారు.
కేటీఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజలకు ఆయన మరిన్ని సేవలందించేలా దీవించాలని కాంక్షిస్తూ తిమ్మప్ప స్వామివారికి అర్చకులతో ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు చేయించారు. అనంతరం ఆలయ వేద పండితులు నాయకులకు ఆశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు.
ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ ప్రగతి పథంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పోషిస్తున్న పాత్ర అమోఘమని కొనియాడారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా తిమ్మప్ప స్వామి ఆలయంలో అర్చనలు చేయడం సంతోషంగా ఉందన్నారు. కేటీఆర్ పిలుపు మేరకు ఆలయ సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, డి శేఖర్ నాయుడు పార్టీ కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు మరియు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు



# లారీ ఢీకొని యువకుడు మృతి



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి చింతకాని : ఖమ్మం రూరల్ మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రోడ్డులో బిలీప్ ఆస్పత్రి సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చింతకాని మండలం నామవరం గ్రామానికి చెందిన యలమల గోపీనాథ్ (24) మృతి చెందాడు.
వివరాల ప్రకారం, బైక్పై వెళ్తున్న గోపీనాథ్ను లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఘటనాస్థలంలోనే మృతి చెందినట్లు సమాచారం.
ఈ ఘటనతో నామవరం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉండగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

## కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని చింతకాని మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం చిన్నారులకు కేక్ పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కేటీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ పరిపాలన తదితర రంగాల్లో ఆయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకువచ్చాయని కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ యువతకు ఆదర్శంగా నిలిచిన నాయకుడు కేటీఆర్ అని పేర్కొంటూ, ఆయనకు ఆయురారోగ్యాలు కలిగి ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.
కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుని పార్టీ ఐక్యతను చాటారు. వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.
ఈ కార్యక్రమంలో చింతకాని మండల బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, మాజీ ఎంపీపీలు, సొసైటీ డైరెక్టర్లు, వివిధ హోదాలు నిర్వహించిన ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్వేష రెచ్చగొట్టే చర్యలు, విద్యార్థులపై లాఠీ చార్జీ దుర్మార్గం

- జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ప్రెసిడెంట్ మహ్మద్ పాషామీయా



**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ కార్యదర్శి టి.కాలేషా అధ్యక్షతన జరిగిన సమావేశం.ఇటీవల బీ.ఆర్.కె. న్యూస్ డిబెట్ లో విజయవిహారం, జై భారత్ నేత, రమణమూర్తిపై కష్యపు రెడ్డి అనే ఆర్ఎస్ఎస్ మతోన్మాది చెప్పుతో జరిపిన దాడిని మరియు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై పోలీసు లాఠీచార్జిని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటి అధ్యక్షుడు మహ్మద్ పాషామీయా తీవ్రంగా ఖండించారు. 2026, జూలై-24, కీసర సర్కిల్, జవహర్ నగరంలో జీహెచ్ఎంసీ, దేవేందర్ నగర్ లో కమిటీ సమావేశం టి.కాలేషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాషామీయా ప్రసంగిస్తూ, శాంతి యుతంగా పరీక్ష పేపర్ల లీకేజీపై ఆందోళన చేస్తున్న విద్యార్థులు, విద్యార్థినీలపై మరియు మహిళా జర్నలిస్ట్ పై బీజేపీ, ఆర్ఎస్ఎస్, పోలీసులు అనుసరించిన అనుచిత ప్రవర్తన దుర్మార్గం, అమానుషం, అప్రజాస్వామికం అని మండిపడ్డారు. ఖండవారంతో సభ్యసమాజం తలదించుకునేలా విద్వేష, రెచ్చగొట్టే, వెకిలి చేష్టల చర్యలు మరియు లాఠీచార్జి కేంద్రంలోని బీజేపీ ప్రధాని నరేంద్రమోదీ, అమిత్ షాల ప్రభుత్వానికి సిగ్గుచేటని అన్నారు. లక్షలాది మంది పిల్లల జీవితాలను వీధిన పడేసిన అవినీతి కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్రను రాజీనామా చేయాలని విద్యార్థిలోకం ప్రజాస్వామ్య పద్దతిలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులను వెంటాడి, వేటాడి, రబ్బరు బుల్లెట్లతో కాల్పులు, టియర్ గ్యాస్ ప్రయోగించడం, లాఠీలకు మేకులు కొట్టి రక్తం వచ్చేలా కొట్టడం లాంటి చర్యలు ఎందరో విద్యార్థి, విద్యార్థుల తల్లి దండ్రులను కంటతడి పెట్టించాయని గుర్తుచేశారు. ఇప్పటికైన విద్యామంత్రిని భర్తరఫ్ చేసి, నిరసన కార్యక్రమంలో నష్టపోయిన విద్యార్థులను అన్నివిధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయమూర్తుల చేతుల్లో ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుందని అనుకునే పరిస్థితి నుండి, ఒకరిద్దరు న్యాయ మూర్తులు చేసే అభ్యంతకరమైన వాఖ్యలు, న్యాయం కోసం కోట్లు మెట్లెక్కిన బాదిత విద్యార్థుల పిటిషన్ల తిరస్కణ ప్రజాస్వామ్య విలువలను అపహాస్యం చేసేలా మాట్లాడడం బాదాకరమని ఆవేదన చెందారు. సైయద్ ముబషీర్, మహ్మద్ వాహేద్, మొయినుద్దీన్, జావేద్, సైయద్, షేక్ ముర్తుజా, హైదర్, అజ్మతుల్ హైదర్, మౌలానా, ఆరీఫ్ సాబ్, మహ్మద్ ఆర్మన్, ఇమ్రాన్, సఫీ తదితరులు పై సమావేశంలో పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజాగళంగా కేటీఆర్ నాయకత్వం -- మాజీ మంత్రి పువ్వాడ

- బీఆర్ఎస్ హయంలో ఖమ్మం అభివృద్ధికి కేటీఆర్ సహకారం



**సి కే న్యూస్ ప్రతినిధి** తెలంగాణ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూ, ప్రజా సమస్యలను బలంగా లేవనెత్తి ప్రజాగళంగా నిలుస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అద్భుతమైన నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారని మాజీ మంత్రి శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ కొనియాడారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం ఆయనకు పువ్వాడ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, యువతకు అవకాశాలు, పారిశ్రామిక ప్రగతి, ఐటీ రంగ విస్తరణ, పట్టణాభివృద్ధి వంటి అంశాల్లో కేటీఆర్ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రస్తుతం ప్రతిపక్షంలోనూ ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ సబ్బండ వర్గాల సమస్యలను శాసనసభలోనూ, ప్రజాక్షేత్రంలోనూ గట్టిగా వినిపిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న నాయకుడు కేటీఆర్ అని పువ్వాడ పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయంలో ఖమ్మం జిల్లాతో పాటు నగరం సమగ్రాభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధుల మంజూరులో కేటీఆర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జిల్లా అభివృద్ధి కోసం ప్రతి ప్రతిపాదనకు సానుకూలంగా స్పందిస్తూ ఖమ్మాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు కేటీఆర్ అందించిన సహకారం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. ప్రజాసేవలో మరింత శక్తి, ఉత్సాహంతో కేటీఆర్ ముందుకు సాగాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆకాంక్షించారు.

## రోడ్డు ప్రమాదానికి నివారణ చర్యలు

సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బత్తిని శ్రీకాంత్ గౌడ్



**గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు :** గరిడేపల్లి మండల కేంద్రంలో కోదాడ జడ్చర్ల ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదానికి నివారణ చర్యలు చేపడుతున్నట్లు మండల సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ బత్తిని శ్రీకాంత్ గౌడ్ అన్నారు ఆర్ అండ్ బి శాఖ అధికారులతో కొన్ని ప్రమాదకరమైన స్థలాలను గుర్తించి వాటిని తక్షణమే నివారణ చర్యలు స్పీడ్ బ్రేకర్లు ఆర్ అండ్ బి బోర్డులు ఏర్పాటు చేస్తామని వారు అన్నారు వారి వెంట ఆర్ అండ్ బి అధికారులు పోలీస్ సిబ్బంది హోంగార్డు రత్నం తదితరులు పాల్గొన్నారు

## వర్గ పోరాటాల ద్వారానే పార్టీ నిర్మాణం నీట్ ప్రశ్నా పత్రాలు లీకేజీకి విద్యామంత్రి రాజీనామా చేయాలి.కమ్యూనిస్టులు మతానికి వ్యతిరేకం కాదు మతం పేరుతో జరిగే ఉన్మాదానికి మాత్రమే వ్యతిరేకం.




**సీ.కే న్యూస్ ప్రతినిధి ఖమ్మం** సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం సిపిఎం పార్టీ మండల కార్యాలయానికి కుర్చీలు ఫ్యాన్లు వితరణ.

పాలకవర్గాలు పెట్టుబడి వర్గానికి సామ్రాజ్యవాదులకు భూస్వాములకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తుండటంతో కమ్యూనిస్టు పార్టీలు వాటికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తూ పని చేస్తున్నాయని వర్గ పోరాటాల ద్వారానే పార్టీ విస్తృతంగా నిర్మాణం చేపట్టాలని ఉదయం క్లాసు బోధించిన టీచర్ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య కార్యకర్తలకు బోధించారు.

ఎరుపాలెం మండల పరిధిలోని భీమవరం గ్రామంలో అమరజీవి కామ్రేడ్ గొల్లపూడి రాజారావు నగర్ గా శిక్షణ తరగతుల స్థల వేదికకు నామకరణం చేసి సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులకు తొలుత పార్టీ సీనియర్ నాయకులు గొల్లపూడి పెద కోటేశ్వరరావు శిక్షణా తరగతుల ప్రారంభ సూచికగా సిపిఎం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం శిక్షణ తరగతులకు ప్రారంభ ఉపన్యాసాన్ని మధిర నియోజకవర్గ డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల కాలంలో ఎన్నో ప్రశ్నాపత్రాలు లీకేజీలకు పాల్పడిందని అన్నారు. నీట్ ప్రశ్నా పత్రాలు లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థుల పైన లాఠీచార్జి చేసిన పోలీసులను అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు సంవత్సరాలు తరబడి చదువుకొని లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ప్రభుత్వం నిర్వహించిన పరీక్షలు రాస్తే ప్రభుత్వాలు ప్రశ్న పత్రాల పేపర్లను ముందుగానే లీకేజీ చేసి అనంతరం విద్యార్థుల ఆందోళనలతో వాటిని రద్దు చేస్తామంటే విద్యార్థులు ఏమై పోవాలి,వాళ్ల పడ్డ కష్టం ఏం కావాలి, తల్లిదండ్రులు ఖర్చుపెట్టిన లక్షల రూపాయలు ఏమి అయిపోతాయో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్ గా మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు వ్యవహరించారు. పార్టీ కార్యక్రమం - పార్టీ విశిష్టత అనే క్లాసును దివ్వెల వీరయ్య బోధించారు. సిపిఎం పార్టీ ప్రజల సమస్యల కోసం ప్రజల అవసరాల కోసం పనిచేస్తుందని అన్నారు.ఎవరికీ ఏ కష్టం వచ్చినా ప్రజల తరఫున పోరాటాలు చేసేది సిపిఎం పార్టీ అని అన్నారు. రాబోయే కాలమశీలో భవిష్యత్తు కమ్యూనిస్టు పార్టీలదే అని అన్నారు. మతం- మతోన్మాదం అనే క్లాసులు జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ బోధించారు.ప్రతి మనిషి తనకు నచ్చిన మతంలో ఉండవచ్చని ఎవరి మతం వారికి గొప్పదని ఎదుటివారి మతాన్ని కించపరచడం ద్వారా మత ఉన్మాదం రెచ్చగొట్టడం ద్వారా రాజకీయాలు నడపడం దేశ భవిష్యత్తుకు ప్రజలకు తీవ్రమైన ప్రమాదం అని అన్నారు.దీనిని ప్రతి ఒక్కరూ గ్రహించాలని తెలియజేశారు.కాబట్టి కమ్యూనిస్టులు మతానికి వ్యతిరేకం కాదని మతం పేర జరిగే ఉన్మాదానికి మాత్రమే వ్యతిరేకులని అన్నారు. సిపిఎం పార్టీ మండల కార్యాలయానికి తలపురెడ్డి సీతారామరెడ్డి,దివ్వెల కృష్ణమూర్తి మనమళ్లు, శీలం కోటిరెడ్డి,ఉన్నం శ్రీనివాసరావు,పొట్టేటి వెంకటనారాయణరెడ్డి, బోజడ్ల ప్రభాకర్,కూడే లి నాగేశ్వరరావు, వల్లభనేని హరిప్రసాద్ 130 కుర్చీలు ఏడు ఫ్యాన్లు దాతలు వితరణ చేశారు.దాతలను డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, దివ్వెల వీరయ్య, మద్దాల ప్రభాకర్ వారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో నల్లమోతు హనుమంతరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, కన్నెబోయిన శ్రీను,షేక్ లాలా,దూదిగశీ బసవయ్య, మేడగాని తిరుపతిరావు, కూడెల్లి నాగేశ్వరరావు, చిత్తారు కిషోర్, దివ్వెల వీరాంజనేయులు, రామిశెట్టి కోటేశ్వరరావు,అజ్మీర చంద్రు,బేతి శ్రీనివాసరావు, మందడపు ప్రభాకర్, గోధుమ వెంకటేశ్వరరావు, గొబ్బూరు కృష్ణంరాజు, షేక్ మస్తాన్,కొండేపాటి శివయ్య, నాగలవంచ సత్యనారాయణరెడ్డి, షేక్ జానీ,గొల్లపూడి లక్ష్మి,షేక్ కరీం,వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## విదేశాల్లోని భారతీయుల రక్షణకు కేంద్రం ఎలాంటి చర్యలు చేపడుతోంది..?

- గత కొన్నేళ్లుగా విదేశాల్లో భారతీయులపై దాడులు, నిర్బంధాలు పెరిగాయా..?
- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- ఖితపూర్వక సమాధానం ఇచ్చిన కేంద్రమంత్రి



**సి కే న్యూస్ ప్రతినిధి న్యూ ఢిల్లీ:** విదేశాల్లో సంక్షోభాలు, యుద్ధ వాతావరణం నెలకొన్నప్పుడు భారతీయ పౌరులను సురక్షితంగా రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో శుక్రవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు సమాధానం ఇచ్చింది. విదేశాల్లో భారతీయ పౌరులు, విద్యార్థులు, కార్మికులపై దాడులు, వేధింపులు, అక్రమ నిర్బంధం ఘటనలు గత మూడేళ్లలో పెరిగాయా? దేశాల వారీగా అటువంటి ఘటనల వివరాలు ఏమిటి? రాయబార కార్యాలయాలు అందించిన సహాయం ఎంత? సంఘర్షణ ప్రాంతాల నుంచి భారతీయులను సకాలంలో తరలించేందుకు తీసుకున్న దౌత్యపరమైన, అత్యవసర చర్యలు ఏమిటి? అనే ప్రశ్నలకు కేంద్రం సభలో వివరాలు వెల్లడించింది. కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

భారత రాయబార కార్యాలయాల ద్వారా సత్వర చర్యలు

?విదేశాల్లో భారతీయ పౌరులు, విద్యార్థులు లేదా కార్మికులపై దాడులు, వేధింపులు, అక్రమ నిర్బంధం వంటి ఘటనలు ఎదురైనప్పుడు ఆయా దేశాల భారతీయ రాయబార కార్యాలయాలు వెంటనే స్పందిస్తున్నాయని కేంద్రం తెలిపింది. సంబంధిత దేశాల అధికారులతో మాట్లాడి బాధితులకు తగిన సహాయం అందించడంతో పాటు, దర్యాప్తు వేగవంతం చేసి దోషులకు చట్టపరమైన శిక్షపడేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. ఈ సమస్యలను దౌత్యపరమైన చర్చలు మరియు అధికారిక వేదికల ద్వారా ఆయా దేశాల ప్రభుత్వాల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

విదేశాల్లో అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు..

తక్షణమే స్పందించేందుకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'ర్యాపిడ్ రెస్పాన్స్ సెల్' పనిచేస్తోందని, ఇది అన్ని రక్షణ విభాగాలు, సేవలు మరియు మంత్రిత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటుందని తెలిపింది. డిజిటల్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సొల్యూషన్ ను కూడా సిద్ధం చేసినట్లు వెల్లడించింది.

గత రెండేళ్లలో చేపట్టిన ఆపరేషన్ల వివరాలు

2024 లో హైటిలో 'ఆపరేషన్ ఇంద్రవతి' ద్వారా 17 మందిని, కువైట్‌లో ప్రత్యేక విమానం ద్వారా 45 మంది మృతదేహాలను తరలించారు. అలాగే 2024-25 లో సిరియా నుండి 86 మందిని, 2022-25 మధ్య కాలంలో ఇరాక్ నుండి 135 మందిని రక్షించారు. 2025లో ఇరాన్‌లో 3,597 మందిని, అలాగే ఇజ్రాయెల్‌లో 818 మందిని సురక్షితంగా రప్పించారు. 2025లో శ్రీలంకలో చేపట్టిన హెచ్ఏడీఆర్ 'ఆపరేషన్ సాగర్ బంధు' ద్వారా ప్రత్యేక ×ూఖీ విమానాలు మరియు వాణిజ్య విమానాల ద్వారా మొత్తం 2,500 మంది భారతీయులు క్షేమంగా చేరుకున్నారు. 2025-26లో మయన్మార్-థాయ్‌లాండ్ సరిహద్దు ప్రాంతాల్లోని సైబర్ నేర కేంద్రాల నుంచి 1,741 మంది భారతీయ పౌరులను రప్పించారు. తాజా పరిణామాల నేపథ్యంలో 2026లో పశ్చిమాసియా సంక్షోభం సమయంలో ఇరాన్ నుండి ఆర్మేనియా మీదుగా సరిహద్దు దాటి వచ్చి అందుబాటులో 2,557 మంది భారతీయులు స్వదేశానికి చేరుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఆయా వివరాలను సభ ముందుంచింది.

తెలంగాణలో 17 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పూర్తి

దేశవ్యాప్తంగా, రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల అభివృద్ధిపై లోక్‌సభలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అడిగిన మరో ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం వివరాలు అందజేసింది. తెలంగాణలో ఇప్పటివరకు మొత్తం 40 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఆమోదం పొందగా, వాటిలో 17 యూనిట్లు పూర్తై విజయవంతంగా కార్యకలాపాలు సాగిస్తున్నట్లు కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో ఈ ప్రాజెక్టుల నిమిత్తం రూ. 7,623 లక్షలు మంజూరు కాగా, రూ. 6,053 లక్షలు వినియోగించబడ్డాయి. అలాగే వివిధ కేంద్ర పథకాల కింద మరో 13 యూనిట్లు మంజూరు కాగా అవి ప్రస్తుతం వివిధ దశల్లో పురోగతిలో ఉన్నట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

## గద్వాల జిల్లాలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు...

**జోగులాంబ గద్వాల జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి.**

**బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ**

**సి కే న్యూస్ ప్రతినిధి** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలు జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా అత్యంత ఘనంగా జరిగాయి. బీఆర్ ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఈ వేడుకలను పండుగలా నిర్వహించారు.

వర్కింగ్ ప్రెసిడెంట్

కేటీఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రత్యేకగా

ఈ సందర్భంగా గద్వాల బిఆర్ ఎస్ ఇన్‌చార్జ్ బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ... తెలంగాణ ప్రగతి రథసారథి, ఐటీ రంగ పితామహుడు, యువతకు ఆదర్శప్రాయుడైన కేటీఆర్ నిరంతరం ప్రజాసేవలో ముందడుగు వేస్తున్నారని కొనియాడారు. కేటీఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని కాంక్షిస్తూ స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు నాయకులకు వేద ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.

సేవా కార్యక్రమాలతో పార్టీ అందజేశారు హోరెత్తిన జిల్లా కేంద్రం:

కేటీఆర్ పుట్టినరోజును పురస్కరించుకుని బాసు హనుమంతు నాయుడు నేతృత్వంలో పట్టణంలో విస్తృతంగా సేవా



కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్య నాయకుల సమక్షంలో గద్వాల జిల్లా వాల్మీకి భవనం దగ్గరలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కేటీఆర్ పిలుపు మేరకు పలుచోట్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల నాయకులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగిలిగొండలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను మాజీ సర్పంచ్ చాట్ల సురేష్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గడ్డం శీను ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి చిన్నారులకు పంపిణీ చేస్తూ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో, ఐటీ రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడంలో, పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడంలో, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేటీఆర్ పాత్ర విశేషమని కొనియాడారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న కేటీఆర్‌కు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షించారు.జన్మదిన వేడుకల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని కేటీఆర్‌కు మద్దతుగా నినాదాలు చేశారు. వేడుకలు ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా సాగగా,ద

గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ



కమిటీ సభ్యులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఘనంగా భారత్ బంద్ విజయవంతం




**నీట్ అక్రమాలు, పేపర్ లీకేజీలు, విద్యార్థులపై పోలీసుల దాడులను ఖండిస్తూ విద్యార్థి సంఘాల నిరసన**

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు , ఎన్ఎస్యుఐ, తదితర వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర పిలుపు మేరకు నిర్వహించిన బంద్ గద్వాల జిల్లాలో విజయవంతమైంది.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ గద్వాల జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ, దేశంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే విధానాలను విద్యార్థి సంఘాలు ఎన్నటికీ సహించబోవని అన్నారు. నీట్ పరీక్షలలో చోటుచేసుకున్న అక్రమాలు, పేపర్ లీకేజీలు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన ఘటనలని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర, పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అలాగే, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థి, యువజన సంఘాలు నిర్వహించిన శాంతియుత నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడం, నాయకులను బలవంతంగా చెదరగొట్టడం, పలువురిని అదుపులోకి తీసుకోవడం, విద్యార్థులపై బలప్రయోగానికి దిగడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తీవ్రంగా ఖండించారు. ప్రశ్నించే విద్యార్థుల గొంతును అణచివేయాలని చేసే ప్రయత్నాలను దేశ ప్రజలు గమనిస్తున్నారని, ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయడం ఎంతమాత్రం సమంజసం కాదని అన్నారు.
విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన, సమాన విద్య అందించేలా చర్యలు చేపట్టాలని, పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటించాలని, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. విద్య హక్కును పరిరక్షించేందుకు అవసరమైతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నీట్ అవకతవకలపై బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో ాూ×ాఖీ జిల్లా అధ్యక్షుడు భరత్,ాూ×ాఖీ జిల్లా నాయకులు గంగాధర్, యామప్ప,అంజి,ాణూఖ జిల్లా అధ్యక్షుడు హలీం పాషా,చీూఖ× జిల్లా అధ్యక్షుడు వెంకటేష్,ఖూఖీ× రాష్ట్ర సహాయ కార్యదర్శి రంగస్వామి,ాణూఖ జిల్లా అధ్యక్షుడు హరీష్, తదితర విద్యార్థి నాయకులు పాల్గొనడం జరిగింది.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.....

- కేక్ కట్ చేసి,మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి
- బాసు హనుమంతు నాయుడు
- మాజీ మున్సిపల్ ఛైర్మన్ బీఎస్.కేశవ్



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ప్రజల అభిమాన నాయకుడు,భవిష్యత్ తెలంగాణ రాష్ట్ర దిక్సూచి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పార్టీ నాయకులతో కలిసి,బాసు హనుమంతు నాయుడు నిర్వహించారు.... అంతక ముందు,పార్టీ కార్యాలయం ఆవరణలో కేక్ కట్ చేసి,జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు.....
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....
కేటీఆర్ తెలంగాణ అభివృద్ధికి, పారిశ్రామిక రంగ విస్తరణకు, ఐటీ రంగ ప్రగతికి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం,అభివృద్ధి, సుస్థిరమైన పాలన కోసం కేటీఆర్ ఎల్లప్పుడూ కృషి చేస్తూ దేశవ్యాప్తంగా యువ నాయకులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు...జన్మదిన వేడుకలను కేవలం శుభాకాంక్షలకే పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమంగా మొక్కలు నాటడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో పచ్చదనం పెంపొందించడంతోపాటు పర్యావరణంపై అవగాహన కూడా పెరుగుతుందని అన్నారు...
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు......

# ఇంకుడు గుంతల నిర్మాణానికి ముగ్గు పోసిన సర్పంచ్...



**గద్వాల మల్దకల్ మండలం జులై 24:**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమాన్ని శు క్రవారం ఘనంగా ప్రారంభించారు. గ్రామంలోని నివాసాల వద్ద ఉపాధి హామీ పథకం కింద నిర్మించనున్న ఈ ఇంకుడు గుంతల పనులకు గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి స్వయంగా ముగ్గు పోసి మార్కింగ్ పనులను ప్రారంభించారు.
భూగర్భ జలాల పరిరక్షణే ధ్యేయం:
ఈ సందర్భంగా సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... వర్షపు నీరు వృథా కాకుండా భూమిలోకి ఇంకిపోయేలా ప్రతి ఇంటి ఆవరణలోనూ ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. తద్వారా వేసవి కాలంలో కూడా బావులు, బోరుబావుల్లో నీటి మట్టాలు పెరిగి తాగునీటి ఎద్దడి తప్పుతుందని వివరించారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు.

# 48 గంటల్లోనే దొంగతనం కేస్ చేదించి ప్రశంసలు అందుకున్న కల్వకుర్తి పోలీసులు...



**కల్వకుర్తి పోలీసులు చాకచక్యంగా చోరీ కేసును ఛేదించి రూ.1.75 లక్షల నగదు స్వాధీనం....**

**జవి న్యూస్ కల్వకుర్తి జూలై 24:-** కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ కాలనీలో గల శ్రీ మహాలక్ష్మి వైన్ షాప్లో 19/20-07-2026 రాత్రి జరిగిన చోరీ కేసును కల్వకుర్తి పోలీసులు కేవలం రెండు రోజుల్లోనే ఛేదించారు.

నిందితుడు షాపు వెనుక గోడకు రంధ్రం చేసి లోపలికి ప్రవేశించి, సీసీటీవీ కెమెరాల వైర్లను కత్తిరించి, నగదు రూ.1,75,000/- మరియు డీవీఆర్ను అపహరించి పరారయ్యాడు.దర్యాప్తు సందర్భంగా 22-07-2026న వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో సిమ్ముల మల్లికార్జున రెడ్డి .చిన్న (32), గాంధీనగర్, కల్వకుర్తిను పోలీసులు అనుమానాస్పదంగా గుర్తించి అదుపులోకి తీసుకొని విచారించగా, నేరాన్ని అంగీకరించాడు.నిందితుడి నుండి రూ.1,75,000/- నగదు, ఒక డీవీఆర్, నేరానికి ఉపయోగించిన సుత్తి మరియు కట్టింగ్ ప్లయర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు.
ఇట్టి కేసులో 48 గంటల లోపులో నేరస్థుని పట్టుకొని రీమాండ్ కి తరలించిన ,కల్వకుర్తి సీఐ బి.భీమ కుమార్ , ఎస్సై.కురుమూర్తి, మరియు సిబ్బంది. బి చిరంజీవి,ఎండి నజీరుద్దిన్ , 48 గంటల్లోనే దొంగతనం చేసిన దొంగను పట్టుకున్నందుకు జిల్లా ఎస్పీ డాక్టర్ సగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపీఎస్ మరియు కల్వకుర్తి డి.ఎస్.పి ఎస్ వెంకట్ రెడ్డి సిబ్బందిని అబినందించారు.

# వరుణ యాగం హోమం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గారు....

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో నది అగ్రహారం అహోబిలం మఠం 27 పీఠాధిపతులు దేవాలయం నందు వేద పండితులు ఆధ్వర్యంలో నిర్వహించిన వర్షం కోసం వరుణ యాగం హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.
వరుణ యాగం హోమం మహా యజ్ఞం లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు వరుణ దేవుని కోసం నిర్వహించడం జరిగిందిలి ....
ఎమ్మెల్యే మాట్లాడుతూ..
వర్షాలు లేక రైతులు ఇబ్బంది పడడం జరుగుతుంది. కాబట్టి గ్రామంలో గ్రామస్తులంతా కలిసి ప్రత్యేకంగా వరుణ దేవుని కోసం త్వరగా వర్షాలు ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది.
పూజలు ఫలించి దేవుడు త్వరగా వర్షాలను పడి రైతులకు మంచి పంటలు పండి మంచి గిట్టుబాటు ధర రావాలి



రైతులు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అని ఆ భగవంతున్ని వరుణ దేవుని ప్రార్థించడం జరిగింది.
రైతులు అభివృద్ధి చెందితే దేశం అన్ని రంగాల అభివృద్ధి చెందుతుంది...

# ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా విశ్వశాంతి మహాయాగం .....



**జవి న్యూస్ కల్వకుర్తి జూలై 24:-** ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రత్యేకగా పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న 91వ విశ్వశాంతి మహాయాగం. 16 రోజులపాటు యాగం నిర్వహించే విధంగా నిర్వాహకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం ఉదయం లక్ష్మీ గణపతి హోమం అఘోర పాశుపత రుద్ర హోమాలు అమృత మృత్యుంజయ హోమములు చంద్రగ్రహణ హోమములు నిర్వహించారు. 500 మంది రుత్వికులు హోమంలో పాల్గొని విశ్వశాంతికి నడుం బిగించారు. శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి ఆధ్వర్యంలో యాగం కొనసాగుతున్నది. హనుమాన్ చాలీసా పారాయణం, భగవద్గీత పారాయణం, భజనలు వివిధ భక్త బృందాల ఆధ్వర్యంలో యోగశాలలో నిర్వహిస్తున్నారు. సాయంత్రం వేళ అష్టలక్ష్మి విశేష పూజలు జ్యోతిర్లింగార్చన ద్వాదశ జ్యోతిర్లింగార్చన అభిషేకాలు అర్చనలు కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. వేద పండితుల వేద ఘోష కల్వకుర్తి పట్టణం నలుమూలల మారు మ్రోగింది. ప్రస్తుతం రెండు రోజులుగా కల్వకుర్తి ప్రాంతంలో ముసురు వర్షం యాగఫలమేనని పలువురు మాట్లాడుతున్నారు. యాగంలో పట్టణానికి చెందిన పలువురు పాల్గొని హోమాలు నిర్వహించారు. ఆగస్టు 3 వరకు హోమం కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగుతాయని స్వామీజీ తెలిపారు. యాగశాలలో చేస్తున్న పూజలు, వేదమంత్రాలు పట్టణవాసులకు తెలిసే విధంగా ఏర్పాట్లు చేశారు. దాదాపు 2వేల మందికి అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాగ నిర్వాహకులు జూలూరు రమేష్ బాబు, బిచని బాలకృష్ణ, పోల సురేందర్, మదన మురళి, జంగయ్య గౌడు, ప్రకాష్, పెద్దయ్య గౌడు, కల్మచర్ల గోపాల్, బాదం రాఘవేందర్ తో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భౌతిక కాయానికి నివాళు లర్పించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :ఈరోజు గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీకి చెందిన రాజశేఖర్ క్యాన్సర్ వ్యాధితో మృతి చెందాడు... విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి, ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు....
వీరి వెంట, జి.రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్ ంచీ= జగదీష్,కోటేష్, మోనేష్,లక్ష్మారెడ్డి,వీరేష్, రాము,తిమ్మప్ప, మహేష్, కృష్ణ, మహేందర్, నరేష్, హరికృష్ణ, వీరేష్,జయన్న మరియు తదితరులు ఉన్నారు....

# ఘనంగా రామన్న జన్మదిన వేడుకలు

**ఉద్యమ నాయకులు     పేరుముళ్ల సతీష్**



**పాలక వీడు సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల కేంద్రంలోబిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు 50వ జన్మదిన వేడుకలను పాలకీడు మండల కేంద్రంలో బి ఆర్ స్ పార్టీ నాయకుల పెరుముళ్ళ సతీష్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించడం జరిగింది తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 10 సంవత్సరాలు ఐటీ శాఖ మంత్రిగా ఉండి భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదును ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన మేధావి కేటీఆర్ అని వారుకొనియాడారు కేటీఆర్ నిండు నూరేళ్ల పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఉండాలని వారుఅన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అన్ని గ్రామాల యువ నాయకులు మిగడం పహాడ్ తండా మాజీ సర్పంచ్ రాంబాయి రవి నాయక్ బెట్టే తండా బిఆర్ఎస్ పార్టీ కంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి మాలోతు శారదహరి నాయక్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రామారావు నాయక్ శ్రీను నాయక్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారుం

# ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు ను పంపిణి చేసి,అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ జడ్పీటీసీ,బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

- బాసు శ్యామల హనుమంతు నాయుడు
- మాజీ మున్సిపల్ ఛైర్మన్ బీఎస్.కేశవ్



**సీకే న్యూస్ ప్రతినిధి** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రివర్యులు సిరిసిల్ల శాసనసభ్యులు కేటి రామారావు గారి జన్మదినం సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి,బాసు శ్యామల హనుమంతు నాయుడు గారు రోగులకు పండ్లు ను పంపిణీ చేశారు.... అనంతరం,హాస్పిటల్ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి,వారే స్వయంగా వడ్డించారు....
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు......

## ప్రభుత్వ ఆసుపత్రి నిర్లక్ష్యం.. యువకుడి ప్రాణం బలి!

- గుండెపోటుతో యువకుడు ఆకస్మిక మృతి
- డ్యూటీ డాక్టర్ లేక, కనీస వైద్యం అందక రోడ్డుపైనే తుదిశ్వాస
- శోకసంద్రంలో దౌదర్ పల్లి ఇందిరమ్మ కాలనీ



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లాలో వైద్య శాఖ వైఫల్యం మరో నిండు ప్రాణాన్ని బలిగొంది. ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస వైద్యం అందక, డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఓ యువకుడు అంబులెన్స్‌లోనే ప్రాణాలు కోల్పోయాడు. అందరితోనూ నవ్వుతూ కలివిడిగా ఉండే యువకుడు ఆకస్మికంగా మృతి చెందడంతో ఆ కుటుంబంలో, దౌదర్పల్లి గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది.

సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి:

గద్వాల మున్సిపాలిటీ దౌదర్ పల్లి 7 వ వార్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన అంజి (34) శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గుండెపోటు లక్షణాలు కనిపించడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అయితే, ఆ సమయంలో ఆసుపత్రిలో కనీసం డ్యూటీ డాక్టర్ కూడా అందుబాటులో లేకపోవడం గమనించి కుటుంబ సభ్యులు లబోదిబోమన్నారు.

అక్కడ ఉన్న సిబ్బంది బాధ్యతారహితంగా వ్యవహరించి, పరిస్థితి సీరియస్‌గా ఉందని కర్నూలుకు వెళ్లాలని సూచించారు. కనీసం ప్రాథమిక చికిత్స కింద ఒక ఇంజెక్షన్ కానీ, టాబ్లెట్ కానీ ఇవ్వకుండానే హడావుడిగా వారిని అక్కడి నుంచి పంపించివేశారు.

గత్యంతరం లేని పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు అంజిని అంబులెన్స్‌లో కర్నూలుకు తరలిస్తుండగా మార్గమధ్యలో జాతీయ రహదారిపై కొండందాపురం దగ్గరికి చేరుకునేసరికి పరిస్థితి విషమించి అంజి తుదిశ్వాస విడిచారు.

కన్నీరుమున్నీరవుతున్న కుటుంబ సభ్యులు:

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండి సకాలంలో స్పందించి ఉంటే తమ బిడ్డ బతికి ఉండేవాడని, ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యమే అంజి మృతికి కారణమని కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడికి భార్యతో పాటు ఒక పాప (12), బాబు (13) ఉన్నారు. చిన్న వయసులోనే కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న అంజి కోల్పోవడంతో ఆ భార్యాపిల్లల రోదనలు ప్రతీ ఒక్కరినీ కలచివేశాయి. ఎవరితోనూ ఎలాంటి వైరం లేకుండా అందరితోనూ ఆప్యాయంగా ఉండే అంజి అకస్మిక మరణంతో దౌదర్పల్లి గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. బాధ్యులైన వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు - ఎస్ కేశవ్ మాజీ మున్సిపల్ చైర్మన్.



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :గద్వాల జిల్లా కేంద్రంలోని వాల్మీకి భవనం నందు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదిన పురస్కరించుకొని మాజీ మున్సిపల్ చైర్మన్ బి ఎస్ కేశవ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బాసు హనుమంతు నాయుడు. ఈ సందర్భంగా బిఎస్ కేశవ్ మాట్లాడుతూ... యువతకు ఆదర్శం, బంగారు తెలంగాణకు ఆశా కిరణం, క్లాస్ మాస్ కలగలిసిన యువ నేత కల్వకుంట్ల తారక రామారావుకు గద్వాల నియోజకవర్గ మరియు జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ తరఫున జన్మదిన శుభాకాంక్షలు అని తెలిపారు. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మేఘ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు బిఎస్ కేశవ్ తెలిపారు. ఇట్టి రక్తదాన శిబిర కార్యక్రమంలో గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, యువత తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ జోగులాంబ గద్వాల జిల్లా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం... ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇట్టి కార్యక్రమంలో రిలయన్స్ ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ ఆఫ్ జోగులాంబ గద్వాల జిల్లా చైర్మన్ కృష్ణయ్య, సెక్రెటరీ టైక్వాండో మాస్టర్ శ్రీహరి రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సంఘాల అయ్యప్ప రెడ్డి,
రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు అప్సర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## వి బి జి రాంజీ పథకాన్ని రద్దు చేసి, ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి.

- వ్యవసాయానికి పెంచిన కాంప్లెక్స్ ఎరువులు, పురుగుల మందుల ధరలను తగ్గించాలి.
- వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసే అమెరికాతో, మోడీ చీకటి ఒప్పందని రద్దు చేసుకోవాలని డిమాండ్.
- సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్



తొర్రూరు, సి కే న్యూస్ : వి బి జి రామ్ జి పథకాన్ని రద్దుచేసి పాత మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజు సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో హరిపిరాల, కర్కాల గ్రామాలలో సర్వే నిర్వహించి ప్రజా సమస్యలు ప్రజలు, రైతులు, కూలీలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం బొల్లం అశోక్ మాట్లాడుతూ, ఉపాధి హామీ చట్టం పేరు మార్చి ఉపాధి కూలీల పొట్టగొట్టే కుట్రలు చేస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వం కుట్రలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు అన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, వి బి జి రాంజీ పథకంగా మార్చడం చాలా దుర్మార్గమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. చట్టాన్ని, పథకంగా మార్చడం అంటే కూలీల పొట్ట కొట్టడమే అని ఈ సందర్భంగా వారు గుర్తుకు చేశారు. కూలీలకు దినసరి వేతనాలు కేంద్ర ప్రభుత్వం వాటా 60% రాష్ట్ర ప్రభుత్వం వాటం 40% అంటేనే ఈ పథకానికి తూట్లు పొడిచాడమని వారు ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. అదేవిధంగా వ్యవసాయ రంగాన్ని కూడా కుదేలు చేయడానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకున్నాయని, దానిలో భాగంగానే ఈ మధ్యకాలంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో భారత ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడం అంటేనే వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించడం అని వారు అన్నారు. దానిలో భాగంగానే కాంప్లెక్స్ ఎరువులు, పురుగుమందుల ధరలు కూడా పెంచడం అని వారు ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. వీటన్నిటికీ వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని వ్యవసాయ రంగాన్ని, గ్రామీణ వ్యవసాయ కూలీలను రక్షించుకోవాలని కోరారు. ఈ అన్నిటి సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి కార్యక్రమంలో భాగంగా తొర్రూర్ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే (జైల్ బరో) ధర్నా కార్యక్రమానికి ఉపాధి కూలీలు వ్యవసాయ కూలీలు రైతులు ప్రజలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు బొల్లం మమత, దస్తరి భాగ్య, రైతులు, కూలీలు వెంకన్న, నరేష్ ,అశోక్, ఎస్.కె సాయిబెల్లి, వెంకటేశ్వర్లు, చెన్నబోయిన కొంరెల్లి,అమృత సత్యమ్మ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27 నుంచి అంతా ప్రజా క్షేత్రంలో ఉండాలి



- రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
- క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్, పార్టీ నేతల సమావేశాలు
- ప్రజల సమస్యలను సీరియస్ గా తీసుకోవాలని అధికారులకు సూచన

రాప్తాడు, సి కె న్యూస్ ప్రతినిధి :రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. శుక్రవారం అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్ ఛార్జిలు, ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఉన్న ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ పరంగా చేపట్టవలసిన అంశాలపై చర్చించి, అవసరమైన తీర్మానాలు చేసి మై టీడీపీ యాప్ లో అప్లోడ్ చేశారు. సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ పనులు, అలాగే పేరూరు పరిటాల రవీంద్ర సాగునీటి పథకం కాలువకు భూములిచ్చిన రైతులకు పరిహారం, రాప్తాడు సమీపంలో రేమాండ్స్ పరిశ్రమ, నడిమివంకకు రక్షణ గోడ నిర్మాణం, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాల్లో తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణాలు, హౌసింగ్ నిర్మాణంలో రాక్రీట్ సంస్థ అక్రమాలపై విచారణ వేగవంతం చేయడం, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాలలో సోలార్, పవన విద్యుత్ పరిశ్రమలు నెలకొల్పే అంశం, దాదులూరు సమీపంలోని వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూముల్లో పరిశ్రమలు నెలకొల్పడం, రామగిరి బంగారు గనులను తెరిపించడం వంటివి ప్రధానంగా ఉన్నాయన్నారు. వీటితో గ్రామాల్లో చేపట్టాల్సిన అంశాల గురించి తీర్మాణాలు చేసి రాష్ట్ర పార్టీకి పంపినట్టు వివరించారు. అలాగే ఈనెల 27వ తేదీ నుంచి నిర్వహించే రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం ఇంటింటి ప్రచార కార్యక్రమం గురించి ప్రదానంగా చర్చించారు. బూత్ లెవర్ ఏజెంట్లు, కార్యకర్తల దగ్గర నుంచి నా వరకు ప్రతి ఒక్కరూ 27వ తేది ఇంటింటా ప్రచారం నిర్వహించాలన్నారు. ఉదయం 7:30గంటల నుంచి రాత్రి 9. 00గంటల వరకు రోజుకు 30కుటుంబాలను కలుసుకుని రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ఇంటి సభ్యులకు కరపత్రాన్ని అందిస్తూ ఫోటో తీసి యాప్ లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొనాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

### ప్రజా సమస్యల్ని సీరియస్ గా తీసుకోండి.. ఎమ్మెల్యే సునీత

ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారంలో అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారితో ఓపిగ్గా మాట్లాడుతూ సమస్యలు తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కారించాలని ఆమె అధికారులకు సూచించారు. మరికొన్నింటిని నిర్ణీత గడువులోగా పరిష్కారమయ్యేలా చొరవ చూపాలన్నారు. అర్జీల్లో ప్రధానంగా రెవెన్యూ, హౌసింగ్, పింఛన్లు, విద్యుత్ తో పాటు పలు అంశాలు ఉన్నాయి. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని.. ఎక్కడైనా వాటి పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు కూడా తీసుకుంటు న్నట్టు ఎమ్మెల్యే సునీత వివరించారు.

## ఏన్కూరులో కేటీఆర్ బర్త్‌డే సంబరాలు

**బీఆర్ఎస్‌లో చేరిన మండల ఆర్ఎంపీ వైద్యుల సంఘం అధ్యక్షుడు**





సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జూలై 24 2026: వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకురాలు బానోత్ మనీషా మదన్ లాల్ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను ఏన్కూరు మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి, యువత సంక్షేమం, పారిశ్రామిక ప్రగతికి కేటీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతమై ప్రజలకు చేరువవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

అనంతరం ఏన్కూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల ఆర్ఎంపీ వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ పొట్లంపల్లి శ్రీను బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకురాలు బానోత్ మనీషా మదన్ లాల్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవదాస్, సాంబయ్య, చీటీ కోటేశ్వరావు, ఈశ్వర్ నాయక్, రైలు బుల్లయ్య, దావీదు, బండ చిట్టి, మోతు నరసరావు, కృష్ణ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు బీసీ హాస్టల్లో సమస్యలపై స్పందించిన పరిటాల సునీత

- శానిటేషన్, తాగునీటి సమస్యలకు తక్షణ పరిష్కారం
- 23లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్న ఎమ్మెల్యే సునీత

రాప్తాడు, సి కె న్యూస్ ప్రతినిధి :ఆత్మకూరు మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందించారు. శుక్రవారం మెగా పీటీఎం కార్యక్రమం అనంతరం ఆమె నేరుగా బాలుర వసతి గృహానికి వెళ్లారు. అక్కడున్న పరిస్థితులను పరిశీలించారు. వసతి గృహంలో మంచాలు ఉన్నా వాటిని ఉపయోగించకపోవడం, అలాగే విద్యార్థులు ఎందుకు కింద పడుకుంటున్నారన్న అంశాలను తెలుసుకున్నారు. ఒకే మంచంలో పైన కింద ఇద్దరు పడుకునేలా ఉండటం, అవి ఫ్యాన్ కు తగిలేలా ఉన్నాయని అక్కడి వార్డెన్లు ఇతర సిబ్బంది తెలిపారు. గతంలో మంచాలు వేశామని.. ఫ్యాన్ లు పిల్లలకు తగిలి పిల్లలు గాయపడుతున్న కారణంగా వాటిని వేరే హాస్టల్ కు పంపినట్టు వివరించారు. అలాగే శానిటేషన్, త్రాగునీటి సమస్య గురించి కూడా ఆరా తీశారు. వెంటనే ఎంపీడీఓ, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్, పంచాయతీ సెక్రెటరీతో చర్చించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. టాయిలెట్స్ ప్రతి రోజు శుభ్రం చేయించాలని.. తాగునీటి సమస్య ఎప్పుడు ఉన్నా వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. హాస్టల్ ప్రహరీ గోడ వెలుపలి వైపు ఉన్న పేడ ఎరువు దిబ్బలను ఆమె గమనించారు. తక్షణమే వాటిని అక్కడి నుంచి తొలగించేలా యజమానులకు చెప్పాలని ఆదేశించారు. ప్రస్తుతం వసతి గృహంలో 23లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని.. ఇంకా 9లక్షల నిధులు కూడా ఉన్నాయన్నారు. వసతి గృహంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.



## బాలాజీ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జూలై 24 2026: వైరా నియోజకవర్గ నాయకులు బాదావత్ బాలాజీ ఆధ్వర్యంలో ఏన్కూరు ప్రధాన కూడలిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ఐటీ రంగ విస్తరణ, పారిశ్రామిక ప్రగతి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కేటీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేటీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

## ఆపదలో అండగా 'మే ఐ హెల్ప్ యు'... రక్తదానంతో మహిళకు ప్రాణదానం

యాడికి, జులై 24, సి కె న్యూస్ ప్రతినిధి :అత్యవసర సమయంలో స్పందించి రక్తం అందజేయడం ద్వారా యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు మరొకసారి తమ ఉదారతను, మానవత్వాన్ని చాటుకున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం యాడికికి చెందిన రాధ అనే మహిళ తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో ఆమెకు తక్షణమే శస్త్రచికిత్స అందించాల్సి వచ్చింది. అయితే, ఆమె శరీరంలో రక్తహీనత తీవ్రంగా ఉండటంతో వైద్యులు వెంటనే 'ఏబీ పాజిటివ్ (ఏబీం)' రక్తాన్ని సమకూర్చాలని సూచించారు. సమయం తక్కువగా ఉండటం, అలాగే ఇది కాస్త అరుదైన రక్త సమూహం కావడంతో పేషెంట్ కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందారు.ఈ పరిస్థితిలో వారు "యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్" నిర్వాహకులను ఆశ్రయించి, తమ పరిస్థితిని వివరించి సహాయం కోరారు. సమాచారం అందుకున్న వెంటనే ఫౌండేషన్ ప్రతినిధులు రంగంలోకి దిగి రక్తదాతల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఫౌండేషన్ పిలుపు మేరకు రక్తదాతలు దాసరి ఆంజనేయులు, బండారు లక్ష్మయ్యలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. వారు వెంటనే యాడికి నుండి తాడపత్రికి చేరుకుని, అక్కడి 'సేవ ప్లేట్ సెంటర్'లో తమ విలువైన ఏబీ పాజిటివ్ రక్తాన్ని దానం చేశారు.సకాలంలో రక్తం లభించడంతో వైద్యులు రాధకు ఆపరేషన్ ను విజయవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని, కోలుకుంటున్నారని వైద్యులు స్పష్టం చేశారు. ఆపద సమయంలో తక్షణమే స్పందించి ప్రాణదాతలుగా నిలిచిన దాతలు దాసరి ఆంజనేయులు, బండారు లక్ష్మయ్యలతో పాటు, సమయానికి సహాయం అందించిన యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులకు రాధ బంధువులు శతకోటి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ, సెక్రటరీ ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, ప్రతినిధి కాల రవి కుమార్ తదితరులు పాల్గొని రక్తదాతల సేవలను కొనియాడారు